క్లుప్తంగా

భీమడోలు ఎంఈవోలకు అదనపు బాధ్యతలు



బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోలను అభినందిస్తున్న పూర్వపు ఎంఈవోలు

నిడమర్రు: భీమడోలు ఎంఈవో-1, ఎంఈవో-2గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్, ఏవీఎస్ఎన్ భాస్కర్ నిడమర్రు మండల ఎంఈవో-1,2గా శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఎంఈవో-1గా ఉన్న పుచ్చల శేషు పదవీ విరమణ చెయ్యడంతో ఆయన స్థానంలో శ్రీనివాస్‌ను, ఇప్పటి వరకూ ఎంఈవో-2గా అదనపు విధుల నిర్వహించిన గొర్రెల బాలయ్య స్థానంలో భాస్కర్‌ను విద్యాశాఖ నియమించింది. ఈ సందర్భంగా పూర్వపు నిడమర్రు ఎంఈవోలు కె.రాంబాబు, శేషు, బాలయ్య, పాండురంగారావు, శేషగిరిరావుతోపాటు పలు యూనియన్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో వారిని అభినందించి ఘనస్వాగతం పలికారు.

మహారుద్ర హోమానికి ఏర్పాట్లు సిద్ధం



విద్యుద్దీపాల వెలుగుల్లో మందలపర్రు పంచాయతన క్షేత్రం

నిడమర్రు: మందలపర్రు ఉమానీలకంఠేశ్వర స్వామి పంచాయతన క్షేత్రంలో లోక కల్యాణార్థం ఆదివారం నుంచి 5రోజుల పాటు మహారుద్ర యజ్ఞ హోమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. హోమ పూజల్లో పాల్గొనేందుకు వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ హోమాలను విదేశాల్లో ఎన్ఆర్ఐలుగా ఉన్న వైదిక జ్యోతిష్య పరిశోధకులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన సుగంధ ద్రవ్యాలు ఆలయంలో భద్రపర్చారు. యాగశాల, హోమ గుండాలు నూతనంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించారు.

రెవెన్యూ సదస్సులో 8 అర్జీలు



ఎ.గోకవరం రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు ప్రసాదు

ఉంగుటూరు: ఎ.గోకవరంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 8 మంది రైతులు తమ సమస్యలపై అర్జీలు అందించారని తహసీల్దార్ పూర్ణచంద్రప్రసాదు తెలిపారు. అర్జీలను వేగవంతంగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, గ్రామ రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు. సోమవారం నల్లమాడులో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తామని తహసీల్దారు ప్రసాదు తెలిపారు.

నర్సింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుక



సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

దెండులూరు: దెండులూరు బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు కరస్పాండెంట్ సుగ్గి శెట్టి నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు పశువులపాక, క్రిస్మస్ స్టార్‌ను ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ఫాదర్ బాలరాజు, కరస్పాండెంట్ నూకరాజు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడా సామగ్రి పంపిణీ

దెండులూరు: ఎంచుకున్న లక్ష్యాన్ని నిరంతర సాధనతోనే సాధించవచ్చని గోపన్నపాలెం మాజీ సర్పంచ్ టీడీపీ దెండులూరు మండల అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్ అన్నారు. శనివారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.నత్తానియేలు ఆధ్వర్యంలో యూజీడీ, బీపీడీ వ్యాయామ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఫిజికల్ డైరెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

మ్యాథ్స్ డే వేడుకలు

దెండులూరు: గంగన్నగూడెం సాయి హైస్కూల్లో శనివారం మ్యాథ్స్ డే వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ బోయపాటి వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిబాబు, మ్యాథ్స్ టీచర్లు శ్రీనివాసరామానుజన్‌కు నివాళులర్పించారు. విద్యార్థులు రూపొందించిన గణితం సబ్జెక్టు ప్రాజెక్టులను ప్రదర్శించారు. గణితం సబ్జెక్టును ఇష్టంగా నేర్చుకోవాలని కరస్పాండెంట్ విద్యార్థులకు సూచించారు.

వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యం



పెదవేగి : గార్లమడుగులో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కామిరెడ్డి నాని, జానంపేట బాబు తదితరులు



పెదపాడు: అప్పనవీడులో మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు



దెండులూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పి.విజయబాబు, కామిరెడ్డి నాని

దెండులూరు: నవరత్నాల ప్రదాత బడుగు, బలహీనవర్గాల ఆదర్శ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు వాడవాడలా శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

● వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం తథ్యమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పి.విజయబాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కేకును తోత్తడి వేదకుమారి, పెదవేగి ఎంపీపీ తాతా రమ్యశ్రీ, దెందులూరు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్, పెదవేగి మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సర్పంచులు రఘు, ప్రభు, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పల్లెం ప్రసాద్, సొసైటీ మాజీ చైర్మన్ చల్లగోళ్ల భూస్వామి కేకును కట్ చేశారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తేరా ఆనంద్, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, గొల్లా కిరణ్, నాయకులు దేవానంద్, కట్ట వెంకట సుబ్బారావు, బళ్ళ విజయ్ కుమార్, తోత్త డి కృష్ణ పాల్గొన్నారు.

కూటమి పాలనలో వేధింపులే తప్ప సంక్షేమ పథకాల్లేవు

కూటమి ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, వేధింపులే తప్ప రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శనివారం దోసపాడులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కామిరెడ్డి నాని కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ పెద్ది శెట్టి రోహిణి, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ చట్టమాల యేసు రత్నం, నాయకులు మందపాటి సురేష్, మహేష్ , మారయ్య పాల్గొన్నారు.

● మేదినరావుపాలెంలో సర్పంచ్ ఎం.దుర్గ కుమారి రాజు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కామిరెడ్డి నాని, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడికొండ వెంకటేశ్వరరావు ,కొండయ్య, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, మేడికొండ రాజా,నాయకులు, కార్యకర్తలు కలిసి కేకు కట్ చేశారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సందడి

పెదవేగి : నడిపల్లి కొత్తూరు ఎస్సీ కాలనీలో శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. పెదవేగి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టేటి స్టాలిన్, సీనియర్ నాయకులు మేడికొండ కృష్ణారావు, చల్లగళ్ళ తేజ, పర్వతనేని నరేంద్ర, మునికుమార్, జి. విజయ రాజు, జి తాతారావు తదితరులు పాల్గొన్నారు. ముండూరులో జగనన్న జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నిర్వహించారు.

పెదపాడు మండలంలో...

పెదపాడు: అప్పనవీడులో సర్పంచ్ చిన్నాల ఝాన్సీ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు సూరపనేని బాలవెంకటరమణ, వీరవల్లి వెంకటేశ్వరరావు, ఏసుపాదం పాల్గొన్నారు. పునుకొల్లులో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచారు. అక్కినేని రాజశేఖర్, కంభంపాటి సుబ్రమ్మణ్యం, కంభంపాటి సుబ్బయ్య, పాలిమెట్ల రమేష్, పాలిమెట్ల శివకృష్ణ, మురళీ పాలిమెట్ల విజయకుమార్, టీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఖాజీగూడెంలో స్థానిక నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వట్లూరులో ఆళ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో, పెదపాడు, నాయుడు గూడెంలో అక్కినేని రాజశేఖర్ ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.



పెదవేగి : నడిపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



పెదవేగి : ముండూరులో కేక్ కట్ చేసిన వైఎస్సార్‌సీపీ నేతలు

వైఎస్ జగన్ పాలనలోనే బీసీలకు రాజ్యాధికారం



నిడమర్రు: పత్తేపురంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న నౌడు వెంకటరమణ



ఉంగుటూరు: చేబ్రోలులో మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



భీమడోలు: కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ సునీతామాన్‌సింగ్, పసుపులేటి సత్యనారాయణ



బువ్వనపల్లి పార్టీ కార్యాలయంలో జగన్ బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ దండురాము తదితరులు

- వైఎస్సార్‌సీపీ స్టేట్ బీసీ సెల్ అధ్యక్షుడు నౌడు వెంకట రమణ
- గ్రామాల్లో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

నిడమర్రు: బీసీలకు రాజ్యాధికారం అందించిందిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్‌సీపీ ఏపీ బీసీ సెల్ వర్కింగ్ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ నౌడు వెంకటరమణ అన్నారు. శనివారం నౌడు రమణ ఆధ్వర్యంలో పత్తేపురం పార్టీ కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అధిక సంఖ్యలో పదవులు కేటాయించి బలమైన వర్గంగా నిలబెట్టారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలను మాజీ సీఎం జగన్ సాకారం చేసారని కొనియాడారు. మళ్లీ జగన్‌ను సీఎం చెయ్యాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం ఆయన బీసీ నేతలతో కలిసి భారీ కేక్ కట్ చేసారు. 160 మందికి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లి భాస్కర్, ఏలూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు మందా జయలక్ష్మి, మండల బీసీ సెల్ కన్వీనర్ నక్క బాబి, సోషల్ మీడియా కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యరాజు, సీనియర్ నాయకులు పత్సమట్ల శ్రీనివాసరాజు తదితరులున్నారు.



ఉంగుటూరు: కైకరం కేక్ కట్‌చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

సందడిగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ఉంగుటూరు: మండలంలో వాడవాడలా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చేబ్రోలులో వైఎస్ఆర్ జగనన్న కాలనీ వాసులు జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎలిశెట్టి బాబ్జీ, మాజీ సర్పంచ్ కె.బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. నారాయణపురంలో నిర్వహించిన వేడుకల్లో మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు, ఉంగుటూరు మండల ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, ఎంపీటీసీ అరవెల్లి మహాలక్ష్మి, దానయ్య, నారాయణపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పైడి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో..

నల్లమాడు పంచాయతీ రామచంద్రపురంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. సర్పంచి గౌతు రాము, గౌతు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు గౌతు శ్రీనివాస్, నాయకులు నరేష్, కనూ రు జస్వంత్ పాల్గొని చిన్నారులకు స్వీట్లు పంచారు.



భీమడోలు: రామాలయం వద్ద కేక్ కట్ చేసి నినాదాలు చేస్తున్న రేవాడ శ్రీనివాస్ తదితరులు

● కైకరంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, నక్క శ్రీను, ఎంపీటీసీ పంతులు వెంకన్నబాబు, అనిల్, ఎస్సీ సెల్ మోనిటరింగు కమిటీ సభ్యుడు ప్రభాకరావు పాల్గొన్నారు. చేబ్రోలులో పార్టీ అభిమానులు జగన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న

భీమడోలు: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి గుండెల్లో ఉన్నారని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ అన్నారు. భీమడోలు, కోడూరుపాడు, అంబర్‌పేట, ఎంఎంపురం, పూళ్ల తదితర గ్రామాల్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భీమడోలు సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పసుపులేటి సత్యనారాయణ కేక్ కట్ చేసారు. భీమడోలు రామాలయం సమీపం వద్ద జగనన్న అభిమాని రేవాడ శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. కోడూరుపాడు, ఎంఎంపురంలో మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు సోదరుడు పుప్పాల కార్తీక్ కేక్ కట్ చేసారు. అంబర్‌పేటలో మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ కేక్ కట్ చేసారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఎంపీటీసీలు ఆల్తి గోపి, గంటా శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ అంబటి నాగేంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు మద్దుల రాజా, పెద్దిరెడ్డి నారాయణమూర్తి, పచ్చా బాబి, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, గ్రామ పార్టీల అధ్యక్షులు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, సిద్దాబత్తుల పరమేశ్వరరావు, నాయకులు కిలపర్తి భాస్కరరావు, కూరపాటి రవి, బురకాయల కిరణ్, ఓగిరాల సూర్యచంద్రం, చెక్కా విమల, సుతాపల్లి ప్రసాద్, కాలి రవి, చెక్కా పుల్లయ్య పాల్గొన్నారు.



భీమడోలు: కోడూరుపాడులో కేక్ కట్ చేసి పంచుతున్న పుప్పాల కార్తీక్



గణపవరం: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ప్రజల మద్దతుతో మరోసారి సీఎంగా జగన్

నిడమర్రు/గణపవరం: జనం మెచ్చిన నేతగా గుర్తింపు పొందిన జగనన్నను ప్రజల మద్దతుతో మరోసారి ముఖ్యమంత్రిని చేసే బాధ్యత ప్రతీ వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్యకర్తపై ఉందని గణపవరం ఎంపీపీ దండు రాము అన్నారు. శనివారం బువ్వనపల్లిలో పార్టీ క్యాంపు కార్యాలయంలో గణపవరం, నిడమర్రు మండల నాయకులు కలిసి మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపవరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఆయా కార్యక్రమాల్లో భీమడోలు పార్టీ బాధ్యులు పుప్పాల కార్తీక్, వైఎస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, గణపవరం, నిడమర్రు మండల కన్వీనర్లు దండురాము, సంకు సత్యకుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

పెట్టుబడి సాయం అమలు ఎప్పుడో?

- ప్రభుత్వం తీరుపై పెదవి విరుస్తున్న ప్రజాప్రతినిధులు
- ఉంగుటూరులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఉంగుటూరు: రైతులకు పెట్టుబడి సాయం ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందని ఎంపీటీసీ సభ్యులు ప్రశ్నించారు. రైతు భరోసా పేరుతో గత ప్రభుత్వం రూ.13,500 రైతులకు అందించిందని, ఎన్నికల హామీ ప్రకారం సాగుకు పెట్టుబడి సాయం రూ.20 వేలు కూటమి ప్రభుత్వం ఇప్పటికీ అందించలేదని నారాయణపురం ఎంపీటీసీ బండారు నాగరాజు తదితరులు అన్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రైతు సుఖీభవ పేరున వచ్చే ఏడాది రైతులకు ఈ పథకం అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఉంగుటూరులో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన శనివారం మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కాగుపాడులో దాత అందజేసిన 25 సెంట్ల స్థలంలో ఆర్‌బీకే భవనం నిర్మిస్తే కడితే అక్కడ సమావేశం నిర్వహించకుండా సర్పంచికి సమాచారం ఇవ్వకుండా రేవులో రైతులు సమావేశం ఏర్పాటు చేయడం ఏమిటని సర్పంచి కడియాల సుదీష్ణ ప్రశ్నించారు. దీనిపై ఏఓ మాట్లాడుతూ పొలంబడి వ్యవసాయ క్షేత్రాల్లో నిర్వహించవచ్చని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు మాట్లాడుతూ రూ.46.68 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. మంచినీటి సమస్యలపై కంసాలిగుంట సర్పంచి మాండ్రు శాంత, కైకరం ఎంపీటీసీ చెన్ను సత్యవేణి, దొంతవరం సర్పంచి సత్యవతి ప్రశ్నించారు. వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పంచాయతీరాజ్ ఏఈ కృష్ణమోహన్ వివరించారు. పీఆర్ ఏఈ మాట్లాడుతున్నపుడు నారాయణపురం ఎంపీటీసీ నాగరాజు మాట్లాడుతూ నారాయణపురం, చేబ్రోలు ప్రజలకు ఉపయోగపడే శ్మశాన వాటిక అభివృద్ధిపై ప్రశ్నించారు. ఎంపీటీసీలకు గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ సభ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వైస్ ఎంపీపీ సింగిరెడ్డి సూర్యనారాయణ, ఎంపీడీవో రాజ్‌మనోజు, ఏఈ వేణు, హౌసింగు ఏఈ సతీష్, ఏపీవో మల్లిశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ కిరణ్ కుమార్, ఈవోపీఆర్డీ శ్రీనివాసు, ఎంఈవో వర్మ, వెటర్నరీ డాక్టర్ శిరీష, వెలుగు ఏపీఎం ప్రభావతి, ఆర్‌అండ్‌బీ ఏఈ భాస్కరరావు, హార్టీకల్చర్ ఏవో దేవనందం, ఆయా శాఖల పనుల ప్రగతిని వివరించారు.



ఉంగుటూరు మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి

ఖాతాదారులకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యం

భీమడోలు: ఖాతాదారులకు ఉత్తమ సేవలందించడమే లక్ష్యంగా బ్యాంకు పని చేస్తుందని గుండుగొలను సెంట్రల్ బ్యాంకు మేనేజర్ పి.నాగబాబు అన్నారు. గుండుగొలనులో శనివారం సెంట్రల్ బ్యాంక్ 114వ వ్యవస్థాప దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపకుడు సర్ సోరాబ్జి పోచ్ ఖానావాలా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఖాతాదారుల సమావేశాన్ని నిర్వహించారు. మేనేజర్ పి.నాగబాబు మాట్లాడుతూ ఖాతాదారులకు ఉత్తమ సేవలందించడానికి కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శిరిబత్తిన కొండబాబు, మాజీ ఉపసర్పంచ్ మామిళ్లపల్లి కాశీబాబు, పెద్దలు కొండా గంగరాజు, గోలి రామారావు, కొండ ప్రసాదరాజు, గ్రంధి శ్రీనివాసరాజు, మామిళ్లపల్లి శేషుబాబు, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



గుండుగొలనులో సెంట్రల్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న బ్యాంకు సిబ్బంది

సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ ఏ గుర్తింపు

పెదపాడు: నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఏ గ్రేడ్ గుర్తింపు ఇచ్చిందని ప్రిన్సిపాల్ డాక్టరు కె వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. నాక్ పరిశీలన బృందం నవంబర్ 4, 5 తేదీల్లో తమ కళాశాలలను రెండు రోజులపాటు సందర్శించి కళాశాలలోని మౌలిక సదుపాయాలు, మరియు విద్యా ప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఏ గ్రేడ్ గుర్తింపును ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిడేషన్ గుర్తింపు ఉన్నట్లు చెప్పారు. ఈసందర్భంగా సీఆర్ఆర్ విద్యా సంస్థల అధ్యక్షుడు అల్లూరి ఇంద్రకుమార్ మాట్లాడుతూ తమ కళాశాల అత్యున్నత విద్యాప్రమాణాలతో నిర్వహిస్తున్నామని చెప్పారు. సంస్థ కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్, కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జునుడు మాట్లాడుతూ ఈ గుర్తింపునకు కారణమైన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజిమెంట్ కమిటీ మెంబరు కొండా హరిరామకృష్ణం రాజు వివిధ శాఖల హెచ్‌ఓడీలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మద్దిపాటి కస్తూరి, లక్ష్మీనారాయణ చౌదరి విగ్రహాల ఆవిష్కరణ

దెండులూరు: బ్రహ్మయ్య అండ్ కో ఆడిటర్, విజయవాడ రమేష్ గుండె వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్, అక్షయపాత్ర నిర్వాహకులు మద్దిపాటి సీతారామ్మోహనరావు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన దెండులూరులోని అక్షయపాత్ర ఆవరణలో పలువురు విద్యా వైద్య రాజకీయ ప్రముఖుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం దివంగత మద్దిపాటి కస్తూరి, మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి విగ్రహాలను మద్దిపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దిపాటి రామ్మోహన్‌రావు, కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివంగత మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి సతీమణి శైలజ, సిద్ధార్థ అకాడమీ చైర్మన్ పాలడుగు లక్ష్మణరావు, సినీ హీరో రామ్ తండ్రి పోతినేని మురళి, విజయవాడ రమేష్ ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ రమేష్ బాబు, ఉషా పిక్చర్ అధినేత వడ్లపట్ల ఉషా బాలకృష్ణారావు, స్రవంతి మూవీస్ అధినేత రవికిషోర్, రమేష్ ఆస్పత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజర్ యలవర్తి కార్తీక్ చౌదరి, పిరమిడ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ ఆలూరి ఆనంద్, ఆసుపత్రి అకౌంటెంట్ ఆలూరి శైలజ రాణి, కనకమహాలక్ష్మి బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు, ప్రముఖులు వీరమాచినేని మృత్యుంజయ బాబు పాల్గొన్నారు. దెండులూరు మండలానికి చెందిన రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు పాల్గొన్నారు.



దివంగత మద్దిపాటి కస్తూరి, లక్ష్మీనారాయణ చౌదరి విగ్రహాలను ఆవిష్కరిస్తున్న కుటుంబ సభ్యులు

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

భీమడోలు: గుండుగొలను-2 ప్రాథమిక పాఠశాలలో దాత జల సూత్రం రామాంజనేయులు ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతీ విగ్రహాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించారు. ప్రతి విద్యార్థి సరస్వతీదేవి ఆశీస్సులతో చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విగ్రహ దాత రామాంజనేయులు, నాగదుర్గ దంపతులను పలువులు అభినందించారు. దాత విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కరణం పెద్దిరాజు, మాజీ ఎంపీపీ శిరిబత్తిన కొండబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ వగ్వాల భాస్కర్, మాజీ ఉపసర్పంచులు, టీచర్లు, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.